# క్రై కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం  తెలుగు పత్రిక

సంపుటి :01  సంచిక :41  గురువారం 30-10-2025  పేజీలు:4  వెల:2/-









# మొంథా బీభత్సం... రైల్వే ట్రాక్‌లు జలమయం...

**మహబూబాబాద్‌లో 'మొంథా' బీభత్సం.. రైల్వే ట్రాక్‌లు జలమయం, వందే భారత్ సహా పలు రైళ్లు నిలిపివేత!**

**హైలైట్**

- మొంథా తుఫాను బీభత్సం
- రైల్వే ట్రాక్‌లు జలమయం
- మహబూబాబాద్‌లో పలు రైళ్లు నిలిపివేత

మొంథా తుఫాను ప్రభావంతో తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. మహబూబాబాద్ జిల్లాలో రైల్వే స్టేషన్లు జలమయమయ్యాయి. డోర్నకల్ జంక్షన్ వద్ద ట్రాక్‌లు నీట మునగడంతో పలు రైళ్లు నిలిచిపోయాయి. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం తగ్గితేనే రైళ్ల రాకపోకలు పునరుద్ధరణ అని అధికారులు తెలిపారు. ఉత్తర వాయవ్య దిశగా కదులుతూ బలహీనపడుతున్న ప్పటికీ మొంథా తుఫాను ప్రభావం తెలంగాణపై ఎక్కువగానే ఉంది. ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలోని ప్రధాన రైల్వే మార్గాలు, స్టేషన్లు జలమయమయ్యాయి. దీంతో పలు రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భారీ వర్షాల ధాటికి డోర్నకల్ రైల్వే జంక్షన్ వద్ద రైల్వే ట్రాక్‌లు పూర్తిగా నీట మునిగాయి. సుమారు 5 గంటల పాటు కురిసిన వర్షానికి వరద నీరు రైల్వే స్టేషన్‌లోకి భారీగా చేరింది. డోర్నకల్ జంక్షన్‌లో ఒకటో నంబర్ ప్లాట్‌ఫాంపైకి కూడా నీరు చేరింది. రైల్వే ట్రాక్‌లు నీటిలో మునిగిపోవడంతో, ప్రయాణికుల భద్రత దృష్ట్యా ముందుజాగ్రత్త చర్యగా పలు రైళ్లను జిల్లా పరిధిలోనే నిలిపివేశారు. గోల్కొండ ఎక్స్‌ప్రెస్, ఒక గూడ్స్ రైల్కుబుడ్లును డోర్నకల్ జంక్షన్‌లో నిలిపివేశారు. గోల్కొండ రైలులో 220 మందికి పైగా ప్రయాణికులు ఉన్నారు. గుండ్రాతి మడుగు వద్ద కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌ను సైతం నిలిపివేశారు. మహబూబాబాద్‌లో కృష్ణా ఎక్స్‌ప్రెస్‌ను నిలిపివేయగా, గార్ల సమీపంలో మరో గూడ్స్ రైలును నిలిపివేశారు. విజయవాడ నుంచి వస్తున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను కూడా ఖమ్మం జిల్లా పరిధిలోనే నిలిపివేశారు.గోల్కొండ ఎక్స్‌ప్రెస్, ఒక గూడ్స్ రైలును డోర్నకల్ జంక్షన్‌లో నిలిపివేశారు. గోల్కొండ రైలులో 220 మందికి పైగా ప్రయాణికులు ఉన్నారు. గుండ్రాతి మడుగు వద్ద కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌ను సైతం నిలిపివేశారు. మహబూబాబాద్‌లో కృష్ణా ఎక్స్‌ప్రెస్‌ను నిలిపివేయగా, గార్ల సమీపంలో మరో గూడ్స్ రైలును నిలిపివేశారు. విజయవాడ నుంచి వస్తున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను కూడా ఖమ్మం జిల్లా పరిధిలోనే నిలిపివేశారు.

# రైతులు ఆవేదన



### మెంథ తుఫాన్ కారణంగా చిలుకూరులో నేలకొరిగిన వరి పైరు  రైతులు ఆవేదన

క్రైమ్ కౌంటర్ న్యూస్ చిలుకూరు అక్టోబర్ 29 చిలుకూరు మండల రిపోర్టర్ సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండలలో చిలుకూరు గ్రామంలోని రైతులు కోదాడ నుండి హుజూర్నగర్ వెళ్లే రోడ్డు పక్కన ఉన్న పొలాల రైతులు, గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నేలకొరిగాయి . పంట చేతికి వచ్చే సమయంలో వర్షాలు రావడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి నష్టపోయిన  రైతులను ఆదుకోవాలని అన్నదాతలు వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో  హుజూర్నగర్ కోదాడ రెడ్ పక్కన ఉన్న  పొలాల రైతులు పాల్గొన్నారు.

# అధికారులకు సూచన



క్రైమ్ కౌంటర్ న్యూస్ చిలుకూరు అక్టోబర్ 29 చిలుకూరు మండల రిపోర్టర్ సూర్యాపేట జిల్లా కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గల లో మెంథా తుఫాన్ ప్రభావం వల్ల ఎడతెరపి లేకుండా కురుస్తున్న  భారీ వర్షాలకు  జిల్లా మరియు రెండు నియోజకవర్గాల సంబంధించిన అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోదాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అన్ని శాఖల అధికారులు  గ్రామాలలో పట్టణాలలో ప్రజలు 2 లో

# భక్తులకు గుడ్‌న్యూస్..

కార్తీక పౌర్ణమి సందర్భంగా అరుణాచలం వెళ్లే భక్తుల కోసం టీజీఎస్ ఆర్టీసీశుభవార్త చెప్పింది. హైదరాబాద్ నుంచి నేరుగా రవాణా సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న భక్తుల కోసం ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ప్రకటించింది. దిల్‌షుక్‌నగర్ నుంచి అరుణాచలం గిరి ప్రదక్షిణ మార్గం వరకు ప్రత్యేక బస్సు సర్వీసులను నడపనున్నట్లు వెల్లడించింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామని.. ఆన్‌లైన్ బుకింగ్ సదుపాయం కూడా కల్పించడంతో ఈసారి భక్తులు మరింత సౌకర్యవంతంగా తమ ప్రయాణాన్ని పూర్తి చేయవచ్చని ఆర్టీసీ అధికారులు తెలిపారు.పవిత్ర కార్తీక మాసం సందర్భంగా శివాలయాలను దర్శించుకునేవారు చాలా మంది ఉంటారు. దేశవ్యాప్తంగా శివాలయాలు భక్తుల రద్దీతో ఈ నెల రోజులు కిక్కిరిసిపోతూ ఉంటాయి. ముఖ్యంగా కార్తీక పౌర్ణమి సమీపిస్తున్న తరుణంలో దేశవ్యాప్తంగా ఆలయాల్లో రద్దీ నెలకొంటోంది. ఇక తమిళనాడులోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన అరుణాచలం (తిరువణ్ణామలై)కు తెలుగు రాష్ట్రాల నుంచి నిత్యం చాలా మంది వెళ్తూ ఉంటారు. ఇక ప్రతీ పౌర్ణమికి అరుణాచలం గిరి ప్రదక్షిణ కోసం వెళ్లే భక్తులు చాలా మంది ఉంటారు. ప్రస్తుతం కార్తీక మాసం వేళ.. 2 లో



# అధికారులకు సూచన





## మెంథ తుఫాన్ కారణంగా చిలుకూరులో నేలకొరిగిన వరి పైరు రైతులు ఆవేదన

క్రైమ్ కౌంటర్ న్యూస్ చిలుకూరు అక్టోబర్ 29 చిలుకూరు మండల రిపోర్టర్ సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండలలో చిలుకూరు గ్రామంలోని రైతులు కోదాడ నుండి హుజూర్నగర్ వెళ్లే రోడ్డు పక్కన ఉన్న పొలాల రైతులు, గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నేలకొరిగాయి . పంట చేతికి వచ్చే సమయం లో వర్షాలు రావడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని అన్నదా v తలు వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ కోదాడ రెడ్ పక్కన ఉన్న పొలాల రైతులు పాల్గొన్నారు.

# 17 ఏళ్ల కల సాకారం..

## కానిస్టేబుళ్ల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు

17 ఏళ్ల క్రితం బలిమెల ఘటనలో అమరులైన గ్రేహౌండ్స్ కానిస్టేబుళ్ల కుటుంబాలకు సీఎం రేవంత్ రెడ్డి ఇంటి స్థలాల పట్టాలు అందించారు. నాటి హోంమంత్రి జానారెడ్డి ఇచ్చిన హామీని ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చారు. డీజీపీ శివధర్ రెడ్డి చొరవతో గాజులరామారాంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని.. బలిమెల ఘటనలో అమరులై 33 కుటుంబాలకు.. 200 గజాల స్థలాల చొప్పున కేటాయించారు. ఇతర జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యలను కూడా త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు.సుమారు 17 సంవత్సరాల క్రితం.. నాడు హోం మంత్రిగా ఉన్న జానారెడ్డి ఇచ్చిన హామీని.. ఇప్పుడు ముఖ్యమంత్రిగా అధికారంలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చారు. సుమారు 17 సంవత్సరాల క్రితం అనగా 2008లో బలిమెల ఘటనలో అమరలైన గ్రేహౌండ్స్ కానిస్టేబుళ్ల కుటుంబాలకు ఇంటి స్థలాలు కేటాయిస్తామని నాటి హోంమంత్రి జానా రెడ్డి హామీ ఇచ్చారు. తాజాగా సదరు పోలీసు కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇళ్ల పట్టాలు అందజేశారు. ఆ వివరాలు. బలిమెల ఘటనలో ప్రాణాలు వదిలిన గ్రేహౌండ్స్ కానిస్టేబుళ్లకు చెందిన కుటుంబాల 17 సంవత్సరాల ఎదురుచూపులకు ఇన్నాళ్లకు తెర పడింది. 17 ఏళ్ల క్రితం అనగా.. 2008 లో ఏపీలోని బలిమెల రిజర్వాయర్ వద్ద మావోయిస్టులు.. గ్రేహౌండ్స్ బలగాలపై దాడి చేశారు. ఈ ఘటనలో 33 మంది కానిస్టేబుళ్లు అమరులయ్యారు. ఈక్రమంలో తాజాగా రేవంత్ ప్రభుత్వం వారి కుటుంబసభ్యులకు 200 గజాల ఇళ్ల స్థలాల తాలూకు పట్టాలు అం దించింది. ఈ నెల 21న అమర వీరుల దినోత్సవం సందర్భంగా ఆ కుటుంబాలకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అందచేశారు.

3 లో



# భక్తులకు గుడ్‌న్యూస్..






కార్తీక పౌర్ణమి సందర్భంగా అరుణాచలం వెళ్లే భక్తుల కోసం టీజీఎస్ ఆర్టీసీశుభవార్త చెప్పింది. హైదరాబాద్ నుంచి నేరుగా రవాణా సౌక ర్యం లేక ఇబ్బంది పడుతున్న భక్తుల కోసం ప్రత్యేక బస్సులు నడుపు తున్నట్లు ప్రకటించింది. దిల్‌షుక్‌నగర్ నుంచి అరుణాచలం గిరి ప్ర దక్షిణ మార్గం వరకు ప్రత్యేక బస్సు సర్వీసులను నడపనున్నట్లు వెల్లడించింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ముందస్తు ఏర్పాట్లు చే స్తున్నామని.. ఆన్‌లైన్ బుకింగ్ సదుపాయం కూడా కల్పించడంతో ఈసారి భక్తులు మరింత సౌకర్యవంతంగా తమ ప్రయాణాన్ని పూర్తి చే యవచ్చని ఆర్టీసీ అధికారులు తెలిపారు.పవిత్ర కార్తీక మాసం సంద ర్భంగా శివాలయాలను దర్శించుకునేవారు చాలా మంది ఉంటారు. దేశవ్యాప్తంగా శివాలయాలు భక్తుల రద్దీతో ఈ నెల రోజులు కిక్కిరిసి పోతూ ఉంటాయి. ముఖ్యంగా కార్తీక పౌర్ణమి సమీపిస్తున్న తరుణం లో దేశవ్యాప్తంగా ఆలయాల్లో రద్దీ నెలకొంటోంది. ఇక తమిళనాడు లోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన అరుణాచలం (తిరువణ్ణామలై)కు తెలుగు రాష్ట్రాల నుంచి నిత్యం చాలా మంది వెళ్తూ ఉంటారు. ఇక ప్ర తీ పౌర్ణమికి అరుణాచలం గిరి ప్రదక్షిణ కోసం వెళ్లే భక్తులు చాలా మంది ఉంటారు. ప్రస్తుతం కార్తీక మాసం వేళ..ఈ నేపథ్యంలోనే నవంబర్ 3వ తేదీన జరగనున్న కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా.. శివుడిని ఆరాధించేందుకు అత్యంత విశిష్టమైన రోజు అని అంతా భావిస్తారు. ఈ క్రమంలోనే అరుణాచలంకు భక్తుల రద్దీ పెరగనుంది. ఇది దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) కీలక నిర్ణయం తీసుకుంది. అయితే హైదరాబాద్ నుంచి అరుణాచలంకు నేరుగా చేరుకోవడానికి సరైన రవాణా వ్యవస్థ లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని.. భక్తుల సౌకర్యార్థం టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడపాలని కీలక నిర్ణయం తీసుకుంది.కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తుల రాకపోకల కోసం హైదరాబాద్ లోని దిల్‌షుక్‌నగర్ నుంచి అరుణాచలం గిరి ప్రదక్షిణ మార్గం వరకు ప్రత్యేక బస్సు సర్వీసులను నడపనున్నట్లు తాజాగా టీజీఎస్ఆర్టీసీ ప్రకటించింది. ఇప్పటికే ఈ స్పెషల్ సర్వీసులను ప్రారంభించినట్లు తెలిపిన ఆర్టీసీ అధికారులు.. భక్తుల రద్దీని బట్టి అవసరమైతే మరిన్ని అదనపు బస్సులను కూడా ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు.

# టెన్త్, ఇంటర్ అర్హతతో ఉద్యోగాలు

హైదరాబాద్ పోలీసులు నిరుద్యోగ యువతకు శుభవార్త అందించారు. పోలీస్ సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అక్టోబర్ 30న మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ మేళాలో ఐటీ, సాఫ్ట్‌వేర్, బ్యాంకింగ్, ఫార్మసీ వంటి వివిధ రంగాలలో ఉద్యోగావకాశాలు కల్పించనున్నారు. ఎస్ఎస్‌సీ నుంచి ఎంఫార్మ్ వరకు అర్హత కలిగిన యువతీ యువకులు పాల్గొనవచ్చు.నిరుద్యోగ యువతకు హైదరాబాద్ పోలీసులు గుడ్‌న్యూస్ చెప్పారు. పోలీస్ సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు అక్టోబర్ 30న మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. హైదరాబాద్‌కు చెందిన ప్రొఫెషనల్ ఫుట్‌బాల్ క్లబ్ డెక్కన్ బ్లాస్టర్స్ భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని మెహిదీపట్నంలోని రూప్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేస్తున్నారు. అక్టోబర్ 30న ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ మెగా జాబ్ మేళా జరగనున్నట్లు పోలీస్ ఉన్నతాధికారులు ఓ ప్రకటనలో వెల్లడించారు. ఈ జాబ్ మేళాలో ఐటీ, సాఫ్ట్‌వేర్, బ్యాంకింగ్, ఫార్మసీ, ఇతర ప్రైవేట్ పరిశ్రమలతో సహా వివిధ రంగాలలో ఉద్యోగాల కోసం రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లు నిర్వహించనున్నారు. అనుభవం లేని ప్రతిభావంతులైన ఫ్రెషర్స్‌కు, అలాగే అనుభవం ఉన్న అభ్యర్థులకు కూడా వారి విద్యార్హతలను బట్టి ఇక్కడ ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. అర్హతలు: ఎస్ఎస్‌సీ ( SSC ), ఐటీఐ ( ITI ), డిప్లొమా, ఏదైనా డిగ్రీ, బీటెక్ , బీఫార్మసీ , లేదా ఎంఫార్మ్ వంటి విద్యార్హతలు కలిగిన యువతీ, యవకులు ఈ మేళాలో పాల్గొనడానికి అర్హులు. ఈ ఉద్యోగ మేళా కేవలం హైదరాబాద్ యువతకే పరిమితం కాదని.. రాష్ట్రంలోని ఇతర జిల్లాల నివాసితులు కూడా తమ విద్యార్హత, వ్యక్తిగత వివరాలతో సహా హాజరు కావచ్చునని పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు. విధి నిర్వహణలో తమ ప్రాణాలను త్యాగం చేసిన ధైర్యవంతులైన పోలీస్ సిబ్బంది సేవలను స్మరించుకునే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పోలీసులు రక్షించిన సమాజానికి సేవ చేయడం ద్వారా వారి త్యాగాన్ని గౌరవించాలనే లక్ష్యంతో ఈ జాబ్ మేళాను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. నిరుద్యోగులైన, అర్హత కలిగిన యువత పెద్ద సంఖ్యలో ఈ ఉద్యోగ మేళాకు హాజరు కావాలని, ఉద్యోగావకాశాన్ని దక్కించుకోవాలని అధికారులు ప్రోత్సహిస్తున్నారు. పెద్ద సంఖ్యలో హాజరై, ఈ ముఖ్యమైన సామాజిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# 17 ఏళ్ల కల సాకారం..

## కానిస్టేబుళ్ల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు



వాస్తవానికి గ్రేహౌండ్స్ పోలీసులు మరణించిన సమయంలో హోంమంత్రిగా ఉన్న జానారెడ్డి ఆ ఘటనలో మృతి చెందిన పోలీసుల కుటుంబసభ్యులకు 200 గజాల చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తామని అప్పట్లోనే ప్రకటించారు. కానీ ఇప్పటి వరకు ఆ హామీ ఫైళ్లకే పరిమితమైంది. ఈ క్రమంలో ఇటీవల డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన బి శివధర్ రెడ్డి బలిమెల ఘటన లో మరణించిన పోలీసుల కుటుంబాలకు ఇస్తామని పెండింగ్ లో పెట్టిన ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నాలు ప్రారంభించారు. ఇందుకోసం గాజులరామారాం వద్ద ఉన్న ప్రభుత్వ స్థలంలో బలిమెల ఘటనలో అమరులైన 33 మంది బాధిత పోలీసు కుటుంబాలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి అవకాశం ఉందనే విషయాన్ని ఆయన సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సీఎం ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలోనే రాష్ట్రవ్యాప్తంగా అమరులైన పోలీసు కుటుంబాలకు ఇంకా అందని ఇళ్ల స్థలాల ఫైళ్లను ఉన్నతాధికారులు పరిశీలించడం ప్రారంభించారు. ఈక్రమంలో నిజామాబాద్ జిల్లాలో 1989 నుంచి ఇప్పటి వరకు 18మంది అమర పోలీసు కుటుంబాలు ఇళ్ల స్థలం కోసం నిరీక్షిస్తున్నారని గుర్తించారు. ఇటీవల వీరిలో 9 కుటుంబాలకు ఇందల్వాయి సమీపంలోని గన్నారంలో 200 గజాల ఇంటి స్థలం పట్టాను డీజీపీ శివధర్ రెడ్డి అందచే శారు. బలిమెల సంఘటన జరిగినపుడు తాను ఎస్ఐబి డీఐజీగా ఉన్నానని అప్పటి పోలీసు అమరుల కుటుంబాల బాధ తాను మర్చిపోలేనని తెలిపారు. నాటి అమర పోలీసుల ఇళ్ల స్థలాల సమస్యను మానవీయకోణంలో చూడాలని సీఎం రేవంత్ రెడ్డికి వివరించగానే.. ఆయన క్లియరెన్స్ ఇచ్చారని శివధర్రెడ్డి తెలిపారు. ఇదే కాక.. ఇతర జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న పోలీసు అమరవీరుల ఇళ్ల స్థలాల సమస్యను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. ఈ క్రమంలో అన్ని జిల్లాల ఎస్పీలు, కమిషనర్లు తమ పరిధిలో అమర పోలీసులకు సంబంధించిన ఇళ్ల స్థలాల సమస్యలు పెండింగ్లో ఉంటే ఆ విషయాన్ని తెలి యచేయాలని డీజీపీ కార్యాలయం నుంచి ఇటీవల ఆదేశాలు జారీ అయినట్లు తెలుస్తోంది.

# విమాన ఇంజిన్ తయారీ

- భారత ఏరోస్పేస్ రంగంలో కీలక ముందడుగు
- హైదరాబాద్‌లో విమాన ఇంజిన్ విడిభాగాల తయారీ కేంద్రం
- సాఫ్రాన్ ఇంజిన్స్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ భాగస్వామ్యంలో యూనిట్

**హైదరాబాద్‌లో విమాన ఇంజిన్ విడిభాగాల తయారీ యూనిట్.భారత ఏరోస్పేస్ రంగం లో కీలక అడుగు**

భారత ఏరోస్పేస్ రంగంలో ఒక మైలురాయిగా.. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్, సాఫ్రాన్ భాగస్వామ్యంతో హైదరాబాద్‌లో అత్యాధునిక తయారీ కేంద్రాన్ని ప్రారంభించింది. ఇక్కడ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన 'సీఎఫ్ఎం లీప్' ఇంజిన్ల కీలక విడిభాగాల ఉత్పత్తి జరగనుంది. ఇది భారతదేశాన్ని అంతర్జాతీయ ఏరోస్పేస్ సరఫరా వ్యవస్థలో కీలక భాగస్వామిగా నిలుపుతుంది.



భారత ఏరోస్పేస్ రంగంలో కీలక ముందడుగు పడింది. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వాణిజ్య, యుద్ధ విమానాల ఇంజిన్ల తయారీ సంస్థ సాఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్స్ భాగస్వామ్యంతో టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ (TASL) హైదరాబాద్‌లోని ఆదిభట్లలో అత్యాధునిక తయారీ కేంద్రాన్ని ప్రారంభించింది. 'టాటా సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఫర్ ఏరో ఇంజిన్స్ ' గా పిలవబడే ఈ కేంద్రం, అత్యంత కీలకమైన 'సీఎఫ్ఎం లీప్' ఇంజిన్లలో వినియోగించే కదిలే విడిభాగాల ఉత్పత్తికి వేదిక కానుంది. ఈ భాగాలకు సంబంధించిన క్లిష్టమైన మెషీనింగ్, స్పెషల్ ప్రాసెస్‌ల పనులను కూడా ఈ సెంటర్‌లోనే చేపట్టనున్నారు. ఈ కేంద్రం ప్రారంభోత్సవాన్ని మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ అధికారులు, సాఫ్రాన్ ప్రతినిధుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. సీఎఫ్ఎం ఇంటర్నేషనల్ అభివృద్ధి చేసిన 'సీఎఫ్ఎం లీప్' ఇంజిన్లు తమ అత్యుత్తమ పనితీరు, ఇంధన సామర్థ్యం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయి. ముఖ్యంగా ఈ ఇంజిన్లు విమాన ఇంధనాన్ని ఏకంగా 15 శాతం వరకు ఆదా చేయగలవని, పైగా ఇంజన్ శబ్దం కూడా చాలా తక్కువగా ఉంటుందని సాఫ్రాన్ సంస్థ వెల్లడించింది. ఈ కీలకమైన కదిలే విడిభాగాల ఉత్పత్తి కోసం సాఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్స్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ గత ఏడాది జనవరిలో ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందానికి అనుగుణంగా, టాటా సంస్థ అత్యంత తక్కువ సమయంలోనే ఈ అధునాతన తయారీ కేంద్రాన్ని సిద్ధం చేసింది. ఈ సందర్భంగా టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ సీఈవో, ఎండీ సుకరన్ సింగ్ మాట్లాడుతూ.. అత్యంత కీలకమైన విడిభాగాలను మనదేశంలో తయారు చేయడానికి సంకల్పించడం ద్వారా భారతదేశ సామర్థ్యం, సత్తా అంతర్జాతీయ స్థాయిలో చాటినట్లు అవుతుందని తెలిపారు. ఉత్తమమైన ఇంజిన్లలో ఒకటైన 'లీప్' ప్రోగ్రాంలో భాగం కావడం ద్వా రా, భారతదేశం అంతర్జాతీయ ఏరోస్పేస్ సరఫరా వ్యవస్థలో చేరిన ఘనత దక్కిందని ఆయన వివరించారు. లీప్ ఇంజిన్లకు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద విపణిగా మన దేశం ఉందని సాఫ్రాన్ తెలిపింది. ప్రస్తుతం దేశీయ పౌర విమానాల్లో సుమారు 75శాతం వరకు సీఎఫ్ఎం టర్బోఫ్యాన్ టెక్నాలజీనే వినియోగిస్తున్నారు.ఇప్పటివరకు భారతీయ విమానయాన సంస్థలు 2 వేలకు పైగా లీప్ ఇంజిన్లను ఆర్డర్ చేశాయి. ఈ కొత్త తయారీ కేంద్రం ఏర్పాటుతో.. ఈ కీలక ఇంజిన్లకు అవసరమైన విడిభాగాలు, మద్దతు ఇకపై భారతదేశం నుంచే లభించే అవకాశం ఏర్పడింది. ఇది దేశీయ విమానయాన, తయారీ రంగాలకు పెద్ద ఊతంగా నిలవనుంది.

# చాలా రోజులకు ఇలా..

పసిడి ప్రియులకు షాక్ తగిలింది. గత 10 రోజులుగా భారీ గా తగ్గిన బంగారం ధరలు ఒక్కసారిగా భారీగా పుంజుకున్నాయి. బుధవారం రోజు సీన్ రివర్స్ అయింది. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ కీలక వడ్డీ రేట్లను మరోసారి తగ్గించనున్నట్లు సంకేతాలు వచ్చాయి. ఇవాళ అర్ధరాత్రి దీనిపై ప్రకటన రానుంది. ఈ క్రమంలోనే పసిడి డిమాండ్ పెరగడంతో ఇన్వెస్ట్‌మెంట్లు పెరిగాయి. దీంతో ఇంటర్నేషనల్ మార్కెట్లో, దేశీయంగా రేట్లు పుంజుకున్నాయి. బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి చాలా రోజుల తర్వాత భారీ షాక్ తగిలింది. ఇటీవల వరుసగా తగ్గుతూ వచ్చిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఆల్ టైమ్ గరిష్ట స్థాయిల వద్ద ప్రాఫిట్ బుకింగ్ జరిగింది. ఇందుకు.. అమెరికా- చైనా మధ్య వాణిజ్య యుద్ధం ఆందోళనలు తొలగిపోయి.. పరిస్థితులు కుదుటపడతాయని భావించడంతోనే ఇలా జరిగింది. గత 10 రోజులుగా భారీగా తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్లో స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుపై (31.10 గ్రాములు) ఒక దశలో 4,380 డాలర్ల వద్ద జీవన కాల గరిష్టా

పసిడి ప్రియులకు షాక్ తగిలింది. గత 10 రోజులుగా భారీగా తగ్గిన బంగారం ధరలు ఒక్కసారిగా భారీగా పుంజుకున్నాయి. బుధవారం రోజు సీన్ రివర్స్ అయింది. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ కీలక వడ్డీ రేట్లను మరోసారి తగ్గించనున్నట్లు సంకేతాలు వచ్చాయి. ఇవాళ అర్ధరాత్రి దీనిపై ప్రకటన రానుంది. ఈ క్రమంలోనే పసిడి డిమాండ్ పెరగడంతో ఇన్వెస్ట్‌మెంట్లు పెరిగాయి. దీంతో ఇంటర్నేషనల్ మార్కెట్లో, దేశీయంగా రేట్లు పుంజుకున్నాయి.



కిందటి సమీక్షలో వడ్డీ రేట్లను తగ్గించిన ఫెడ్.. ఇప్పుడు కూడా మరో 25 బేసిస్ పాయింట్లను తగ్గించనున్నట్లు దాదాపుగా ఖరారైంది. CME ఫెడ్ వాచ్ టూల్ కూడా దాదాపు 73 శాతం.. వడ్డీ రేట్లను తగ్గించనున్నట్లు సంకేతాలు ఇచ్చింది. సాధారణంగానే ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గిస్తే.యూఎస్ డాలర్, బాండ్ ఈల్డ్స్ డిమాండ్ తగ్గి.. బంగారం ధర పెరుగుతుంటుంది. ఇప్పుడు అదే జరుగుతోంది. ఫెడ్ వడ్డీ రేట్ల తగ్గింపుపై సంకేతాల నేపథ్యంలో.. ఇప్పటికే బంగారం ధర భారీగా పెరిగింది. ఇంటర్నేషనల్ మార్కెట్లో సీన్ రివర్స్ అయింది. స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు ఇవాళ ఉదయం 3940 డాలర్ల స్థాయిలో ఉండగా.. అక్కడి నుంచి భారీగా పెరిగి ఇప్పుడు వార్త రాసే సమయంలో (అక్టోబర్ 29 సాయంత్రం 6 గంటలకు) 4025 డాలర్లకు పెరిగింది. ఇక సిల్వర్ రేటు కూడా భారీగానే పెరిగి 48.40 డాలర్లకు ఎగబాకింది. ఇక ఇదే సమయంలో డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ. 88.26 వద్ద ఉంది. దేశీయంగా కూడా బంగారం ధర.. భారీగా మారడం గమనార్హం. 22 క్యారెట్ల బంగారం ధర రూ. 1450 పెరిగి తులం రూ. 1,12,200 కు చేరింది. 24 క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములకు రూ. 1580 ఎగబాకి.. రూ. 1,22,400 కు పెరిగింది.

# విజయ్‌కు షాక్..

గత నెలలో తమిళనాడులోని కరూర్ జిల్లాలో నటుడు విజయ్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటన యావత్తు దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘటనలో 41 మంది చనిపోగా.. 60 మందికిపైగా గాయపడ్డారు. బాధిత కుటుంబాలకు వీడియో కాల్ ద్వారా విజయ్ ఓదార్చారు. రెండు రోజుల కిందట చెన్నై సమీపంలోని మహాబలిపురం వద్ద ఓ రిసార్ట్‌లో మృతుల కుటుంబాలను కలుసుకుని, వారికి ఆర్థిక సాయం చెక్కులను అందజేశారు.



4 లో

# విజయ్‌కు షాక్.. రూ.20 లక్షలు తిప్పి పంపిన కరూర్ తొక్కిసలాట బాధిత ఫ్యామిలీ!




- కరూర్ తొక్కిసలాట బాధితులకు ఆర్థిక సాయం
- మహాబలిపురం రిసార్ట్‌లో కలిసిన టీవీకే అధినేత
- రూ.20 చెక్కు వెనక్కి పంపిన మృతుడు భార్య

సెప్టెంబరు 27న కరూర్‌లో తమిళ వెట్రి కళగం (టీవీకే) అధినేత, నటుడు విజయ్ ర్యాలీ సందర్భంగా తొక్కిసలాట చోటుచేసుకుని 41 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో చనిపోయినవారి కుటుంబాలకు విజయ్ రూ.20 లక్షల చొప్పు ఆర్థిక సాయం ప్రకటించారు. ఈ మొత్తానికి సంబంధించిన చెక్కులను రెండు రోజుల కిందట మహాబలిపురం రిసార్ట్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నటుడు విజయ్ అందజేశాడు. అయితే, ఓ బాధిత కుటుంబం విజయ్ ఇచ్చిన చెక్కును తిరిగి పంపడం చర్చనీయాంశంగా మారింది. మృతుల కుటుంబసభ్యుల బ్యాంకు అకౌంట్లలో పరిహారాన్ని టీవీకే అక్టోబరు 18న జమచేసింది. అయితే, మృతుల్లో ఒకరైన రమేశ్ భార్య సంఘవి మాత్రం విజయ్ ఇచ్చిన పరిహారం తిప్పి పంపారు. 'తొక్కిసలాట జరిగిన కొద్ది రోజుల తర్వాత వీడియో కాల్ చేసి మాట్లాడిన విజయ్ నేరుగా వచ్చి మమ్మల్ని ఓదారుస్తామని అన్నారు.. ముందుగా ఆర్థిక సాయం తీసుకోవాలని చెప్పారు.. కానీ, మాకు డబ్బులు ముఖ్యం కాదు. మేము ఆయన పరామర్శ కోసం ఎదురుచూశాం. ఆయన ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదు. విజయ్ ఆహ్వానించిన మహాబలిపురంలో జరిగిన సమావేశానికి వెళ్లలేదు.. కానీ, టీవీకే కార్యకర్తలు మా అత్త, ఆడపడుచు, ఆమె భర్తను తీసుకెళ్లారు' అని సంఘవి తెలిపారు. తమ ఇష్టానికి వ్యతిరేకంగా అకౌంట్‌లో జమచేసిన రూ.20 లక్షల మొత్తాన్ని వెనక్కి పంపామని ఆమె వివరించారు. ఆమె అత్త కూడా మహాబలిపురం సమావేశానికి వెళ్లేందుకు నిరాకరించారు. విజయ్‌ను కలవడానికి తమ బంధువులను తీసుకెళ్లే ముందు టీవీకే తమను సంప్రదించలేదని వారు ఆరోపించారు. ఈ పరిణామాలతో తీవ్ర ఒత్తిడికి గురైన తాము పరిహారాన్ని తిప్పి పంపాలని నిర్ణయించుకున్నట్టు సంఘవి తెలిపారు. డబ్బు పంపిన రసీదును కూడా ఆమె చూపించారు. కరూర్ జిల్లా కొడంగిపట్టికి చెందిన సంఘవి భర్త రమేశ్ తొక్కిసలాట ఘటనలో ప్రాణాలు కోల్పోయారు. కరూర్ తొక్కిసలాట ఘటనపై సీబీఐ విచారణకు సుప్రీంకోర్టు ఆదేశించింది.ఇక, మహాబలిపురంలోని రిసార్టులో బాధితులను కలిసిన టీవీకే అధినేత.. వారికి క్షమాపణలు చెప్పారు. వారికి అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. మరోవైపు, నెల రోజుల తర్వాత విజయ్ మళ్లీ తన రాజకీయ కార్యకలాపాలను మంగళవారం మొదలుపెట్టారు. ఇటీవల కురిసి వర్షాలకు రైతులను ఆదుకోవడంలో డీఎంకే ప్రభుత్వం విఫలమైందని విజయ్ ఆరోపించారు. టీవీకే కార్యక్రమాల సమన్వయం కోసం జనరల్ సెక్రెటరీ ఎన్ ఆనంద్, అధర్ అర్జున్ సహా 28 మంది సభ్యులతో కూడిన ఓ కమిటీని విజయ్ నియమించారు. ద్వితీయశ్రేణి నాయకత్వం నిర్మాణంపై వస్తున్న విమర్శలకు దీంతో చెక్ పడినట్టయ్యింది.

# ప్రియాంక మోహన్ లేటెస్ట్ క్లిక్స్ చూశారా?

పవన్ కళ్యాణ్‌తో కలిసి 'ఓజీ' సినిమాతో బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది అందాల భామ ప్రియాంక మోహన్. సక్సెస్ జోష్ లో ఉన్న ఈ బ్యూటీ.. ఇటీవలే అరబ్ కంట్రీస్ కి హాలిడేకి వెళ్లింది. అక్కడి విశేషాలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో షేర్ చేస్తూ వచ్చింది. అబుదాబిలోని ప్రశాంతమైన వాతావరణంలో, అందమైన లొకేషన్లలో దిగిన ఫోటోలను ప్రియాంక మోహన్ తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పంచుకుంది. ఈ పిక్స్ అభిమానుల దృష్టిని మరింతగా ఆకర్షిస్తున్నాయి. వెకేషన్ నుంచి ఇండియా వచ్చిన తర్వాత ఆమె తన తదుపరి ప్రాజెక్ట్‌లతో మళ్లీ షూటింగ్‌లలో బిజీ కానుంది.




# తొలి టీ20 వర్షార్పణం

- ○ భారత్, ఆస్ట్రేలియా తొలి టీ20 వర్షార్పణం
- ○ వర్షం కారణంగా మ్యాచ్ రద్దు చేసిన అంపైర్లు
- ○ అక్టోబర్ 31న జరగనున్న రెండో టీ 20 మ్యాచ్

కాన్‌బెర్రా వేదికగా భారత్, ఆస్ట్రేలియా మధ్య జరగాల్సిన తొలి టీ20 మ్యాచ్ ఫలితం రాకుండానే ముగిసింది. భారత్ బ్యాటింగ్ చేస్తుండగా వర్షం పదే పదే అంతరాయం కలిగించింది. ఆ తర్వాత 9.4 ఓవర్ల వద్ద మరోసారి ఎంట్రీ ఇచ్చింది. ఎంతకీ తగ్గకపోవడంతో మ్యాచ్‌ను రద్దు చేసినట్లు అంపైర్లు ప్రకటించారు. అప్పటికీ భారత్ స్కోరు 97/1గా ఉంది. రెండో టీ 20 మ్యాచ్ అక్టోబర్ 31న జరగనుంది. భారత్, ఆస్ట్రేలియా మధ్య జరగాల్సిన తొలి టీ20 మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయింది. కాన్‌బెర్రా వేదికగా బుధవారం మధ్యాహ్నం 1.45కి ఈ మ్యాచ్ ప్రారంభమైంది. టాస్ గెలిచిన ఆస్ట్రేలియా తొలుత బౌలింగ్ ఎంచుకుంది. అయితే ఐదు ఓవర్ల ఆట తర్వాత వర్షం ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత మరోసారి వరుణుడు బ్రేక్ ఇచ్చాడు. వర్షం ఎంతకీ తగ్గకపోవడంతో అంపైర్లు మ్యాచ్‌ను రద్దు చేసినట్లు ప్రకటించారు. కాన్‌బెర్రా వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్.. భారత్‌కు బ్యాటింగ్ అప్పగించాడు. అయితే టీ20 నంబర్ వన్ బ్యాటర్‌గా ఉన్న అభిషేక్ శర్మ 19 రన్స్ చేసి ఔట్ అయ్యాడు. నాథన్ ఎల్లిస్ వేసిన ఇన్నింగ్స్ నాలుగో ఓవర్‌లో అభిషేక్.. ఫీల్డర్ మీదుగా ఫోర్ కొట్టే ప్రయత్నంలో భాగంగా బంతిని గాల్లోకి లేపాడు. దాన్ని టిమ్‌డేవిడ్ ఒడిసి పట్టుకున్నాడు. దీంతో 35 పరుగుల వద్ద భారత్ తన తొలి వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ .. బ్యాట్ ఝుళిపించాడు. గత కొన్నిరోజులుగా పేలవ ఫామ్‌లో ఉన్న అతడు.. టచ్‌లో కనిపించాడు. మరోవైపు శుభ్‌మన్ గిల్ సైతం తన శైలికి భిన్నంగా ఎటాకింగ్ గేమ్ ఆడాడు. దీంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. 5 ఓవర్ల తర్వాత మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించింది.దీంతో మ్యాచ్‌ను 18 ఓవర్లకు కుదించారు. ఇక భారత్ 9.4 ఓవర్లలో 1 వికెట్ కోల్పోయి 97 పరుగులు చేసిన సమయంలో వర్షం మరోసారి అంతరాయం కలిగించింది. ఎంతకీ తగ్గకపోవడంతో మ్యాచ్‌ను రద్దు చేసినట్లు అంపైర్లు ప్రకటించారు.మ్యాచ్ ఆగిపోయే సమయానికి క్రీజులో శుభ్‌మన్ గిల్ (20 బంతుల్లో 37 రన్స్), సూర్యకుమార్ యాదవ్ (24 బంతుల్లో 39 రన్స్) క్రీజులో ఉన్నారు. ఇక ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా రెండో గేమ్.. మెల్‌బోర్న్ వేదికగా అక్టోబర్ 31న జరగనుంది.





Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.Published by Banka Indira. at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com